క్లుప్తంగా

ఇసుక లారీ సీజ్

అర్వపల్లి : ఏటూరునాగారం నది నుంచి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను లారీలో హైదరాబాద్‌కు తరలిస్తుండగా అర్వపల్లిలో పోలీసులు గురువారం పట్టుకొని సీజ్ చేశారు. ఈలారీ ఇసుకను హైదరాబాద్‌లో అమ్మడానికై అక్రమంగా తరలిస్తుండగా తమకు అందిన సమాచారం మేరకు పట్టుకున్నామని అర్వపల్లి ఎస్ఐ బి. అంజిరెడ్డి తెలిపారు. లారీ యజమాని దేవరకొండ సత్యం, డ్రైవర్ గుంటి రాజు ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు చెప్పారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా



అవగాహన కల్పిస్తున్న కళాకారుల బృందం

అర్వపల్లి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగుతోపాటు ఇతర సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ గురువారం కోమటిపల్లిలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఆట, పాట, మాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాల నర్సయ్య, జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు, సభ్యులు వెన్నెల నాగరాజు, గద్దం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పి.రాము, ఉపేందర్, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ఆశాకార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విచారణ చేపట్టాలి

తిరుమలగిరి : దళిత బంధు పైలట్ ప్రాజెక్టుగా ఎంపికైన తిరుమలగిరి మండలంలో దళిత బంధు పథకంపై విజిలెన్స్ విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు అన్నెపర్తి జ్ఞానసుందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తిరుమలగిరిలో మాట్లాడారు. కాంట్రాక్టర్లు, అధికారులు కుమ్మక్కై లబ్ధిదారులను నిలువునా ముంచుతున్నారని ఆరోపించారు.

మన ఊరు-మనబడి పనులు ప్రారంభం



పనులను ప్రారంభిస్తున్న వైస్ఎంపీపీ

తుంగతుర్తి : మండల పరిధిలోని కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలలో మన ఊరు-మనబడి పనులను గురువారం డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలం పారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నకిరేకంటి విజయ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, గుండగాని రాములు, ఎస్ఎంసీ చైర్మన్ బుద్ద అంజయ్య, గొట్టిపర్తి ఎంపీటీసీ కేతిరెడ్డి లతవిజయ్‌కుమార్‌రెడ్డి, హెచ్ఎం అప్రాపర్వీన్ పాల్గొన్నారు.

బ్రూణహత్యలకు పాల్పడితే చర్యలు

సూర్యాపేట : బ్రూణహత్యలకు పాల్పడితే చర్యలు తప్పవని డీఎస్పీ నాగభూషణం అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కేంద్రంలోని సంజీవని ఆసుపత్రిని జిల్లా వైద్యాధికారి తనిఖీ చేయగా అక్రమంగా అబార్షన్లు చేస్తున్నట్లు గుర్తించినట్లు తెలిపారు. జిల్లా వైద్యాధికారి ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా పలువురు ఆర్ఎంపీల పేర్లు వెలుగులోకి వచ్చాయని పేర్కొన్నారు. ఏడుగురు నిందితులను అరెస్టు చేశామని.. మరో పది మంది పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితుల నుంచి పోర్టబుల్ అల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషన్, ఏడు సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో పట్టణ సీఐ రాజశేఖర్, ఎస్ఐలు శ్రీనివాస్, సైదులు, ఐడీ పార్టీ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఆయిల్‌పామ్ సాగు పరిశీలన

తుంగతుర్తి : రైతులు వరికి ప్రత్యామ్నాయంగా ఆ యిల్‌పామ్ సాగు చేసి, అధిక ఆదాయం పొందాలని తుంగతుర్తి ఉద్యాన అధికారి వి.స్రవంతి అన్నా రు. గురువారం మండల కేంద్రంలో రైతు నెమురుకొమ్ముల సురేందర్‌రావు వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్‌పామ్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో నిర్మల, లాక్యానాయక్, సైదులు, రైతులు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనపై అవగాహన

నూతనకల్ : క్షయ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ కుందెన అమ్మక్క అన్నారు. క్షయ వ్యాధి నిర్మూలనపై గురువారం మాచనపల్లిలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఎవరైనా దగ్గు, జ్వరంతో బాధపడుతున్నట్లయితే వైద్యసిబ్బందిని సంప్రదించాలని సూచించారు. జాగ్రత్తలు పాటించినట్లయితే క్షయ వ్యాధిని పూర్తిస్థాయిలో నిర్మూలించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిని మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.



మందుల కిట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్

శిథిల భవనం.. వైద్యానికి ఆటంకం

- శిథిలావస్థలో అర్వపల్లిలోని పశువైద్యశాల భవనం
- ఎప్పుడు కూలుతుందో తెలియక భయాందోళనలో వైద్యులు, రైతులు
- పక్కా భవనం నిర్మించాలని వేడుకోలు



పూర్తిగా శిథిలమైన పశువైద్యశాల భవనం

అర్వపల్లి : అర్వపల్లిలోని పశువైద్యశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరింది. అయినా తప్పని పరిస్థితుల్లో ఆ భవనంలో నుంచే వైద్యసిబ్బంది పశు వైద్య సేవలను అందిస్తున్నారు. ఇక్కడ మండల వ్యవస్థ ఏర్పడక ముందే సుమారు 50ఏళ్ల కిందట పశువైద్యశాలను ఏర్పాటు చేశారు. అప్పట్లో నిర్మించిన భవనంలోనే ఇంకా పశువైద్యసేవలు అందుతున్నాయి. ఈ భవనం ప్రస్తుతం పూర్తిగా శిథిలమై కూలే దశకు చేరింది. వర్షం పడితే మొత్తం కురుస్తుంది. దీంతో విలువైన మందులు నీటిలో తడిసి పాడవుతున్నాయి. అంతేకాకుండా ఈ భవనం వెంట 365బీ హైవే రోడ్డు విస్తరణ కావడం, రోడ్డు ఎత్తులో నిర్మాణం జరగడం, భవనం పల్లంలో ఉండటంతో వర్షానికి ఆస్పత్రి పరిసరాలు జలమయం అవుతున్నాయి. వర్షాలు పడిన ప్రతిసారి నీళ్లు ఎండిపోయేంత వరకు పశువైద్యసేవలు నిలిచిపోతున్నాయి. ఈ విషయాన్ని వైద్యసిబ్బంది జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. పశువైద్యశాల స్థలం కొంత రోడ్డు నిర్మాణంలో పోవడంతో ప్రస్తుతం మిగిలిన స్థలం వైద్యశాలకు సరిపోయే పరిస్థితిలో లేదు. దీంతో పశువైద్యానికి ఆటంకం కలుగుతుంది. ఇప్పటికైనా అధికారులు పశువైద్యశాలకు స్థలాన్ని సేకరించి పక్కా భవనం నిర్మించాలని రైతులు, వైద్యసిబ్బంది కోరుతున్నారు.

భవనం సరిగాలేక ఇబ్బందులు



మండలంలో మూగ జీవా లకు వైద్యసేవలందించే ఇక్కడి వైద్యశాలకు భవ నం సరి గాలేక ఇబ్బందులు అవుతున్నాయి. అర్వపల్లిలో శిథిలమైన భవనాన్ని వెంటనే తొలగించి కొత్త భవనం నిర్మించాలి. భవ నం శిథిలం కావడంతో మూగ జీవాలకు ఆరుబయటే వైద్యసేవలు అందిస్తున్నారు.

– వజ్జె వినయ్, జీఎంపీఎస్ జిల్లా నాయకుడు

పక్కా భవనానికి స్థలం కొరత



అర్వపల్లిలోని పశువైద్యశాల భవనం 50ఏళ్ల కిందట నిర్మించింది కావడంతో పూర్తిగా శిథిలమైంది. ప్రస్తుతం ఉన్న స్థలం కొత్త భవనం నిర్మించడానికి చాలడం లేదు. స్థలం చూపిస్తేనే కొత్త భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ఉన్నతాధికారులు చెబుతున్నారు.

– బి.అర్జున్, మండల పశువైద్యాధికారి

అమరుల త్యాగాలు వృథా కావు



భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న మల్లు నాగార్జున్‌రెడ్డి, ఎంపీపీ రేణుక

అర్వపల్లి : భూమి, భుక్తి కోసం, వెట్టిచాకిరీ నుంచి పేద ప్రజల విముక్తి కోసం తమ ప్రాణాలు అర్పించిన అమరుల త్యాగాలు ఎప్పటికీ వృథా కావని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. అర్వపల్లిలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు స్వరాజ్యం పేరిట నిర్మించే మల్లు స్వరాజ్యం స్మారక భవనం నిర్మాణ పనులను గురువారం ఆయన ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. రజాకార్లు, జమీందార్లకు వ్యతిరేకంగా మల్లు స్వరాజ్యం చేసిన పోరాటం మరువలేనిదని చెప్పారు. ఎర్రజెండా ఎప్పటికీ పేదల పక్షాన పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కొలిశెట్టి యాదగిరిరావు, చెరుకు యాకలక్ష్మి, బుర్ర శ్రీనివాస్, వజ్జె వీరయ్య, మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ మన్నె విజయ, గుమ్మడవెల్లి ఉప్పలయ్య, ఎల్లెంల అవిలయ్య, శిగ వెంకన్న, అబ్బులు, వజ్జె వినయ్, రెంటాల శాంతయ్య, సీహెచ్.వీరయ్య, మన్నె యాదగిరి, మేడబోయిన సైదులు, లింగయ్య, యాదగిరి, రామచంద్రయ్య పాల్గొన్నారు.

పేదల ఆరోగ్యమే లక్ష్యంగా 'ఆయుష్మాన్ భారత్'



ఆన్‌లైన్ నమోదును పరిశీలిస్తున్న పందిరి రాంరెడ్డి

ఆత్మకూరు (ఎస్) : పేదల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రధాని మోదీ ఆయుష్మాన్ భారత్ పథకం ప్రవేశపెట్టారని, ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ భారత్‌లో నమోదు కావాలని బీజేపీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి అన్నారు. గురువారం నెమ్మికల్‌లో బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆయుష్మాన్ భారత్ ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పేదలకు ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా రూ. 5 లక్షల వరకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యసేవలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దావీదు, బీజేపీ జిల్లా కార్యదర్శి సంద్యాల సైదులు, మండల నాయకులు తండా వెంకటరెడ్డి, మాదగోని యాదగిరి, బెల్లంకొండ పర్వతాలు, వీరబోయిన సుందరయ్య, పందిరి మాధవరెడ్డి, మడ్డి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో స్వపరిపాలన దినోత్సవం



తొండ గ్రామంలో స్వపరిపాలన వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు



మద్దిరాల : మామిళ్లమడవలోని పాఠశాలలో..

తిరుమలగిరి : తొండ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం కె.అశోక్‌రెడ్డి, ఉపాధ్యాయులు మురళి, మల్లికార్జున్, అనితాకుమారి, జానిబేగం, విద్యార్థులు పాల్గొన్నారు.

మద్దిరాల : మామిళ్లమడవ ప్రభుత్వ పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు వేషధారణల్లో ఆకట్టుకున్నారు.

మహిళలు స్వేచ్ఛ, సమానత్వం కోసం పోరాడాలి

సూర్యాపేటటౌన్ : మహిళలు స్వేచ్ఛ, సమానత్వం కోసం మహిళలు పోరాడాలని రిటైర్డ్ తహసీల్దార్ అరుణజ్యోతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో డీటీఎఫ్ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. మహిళలపై లైంగిక దాడులు జరగకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రేపాక లింగయ్య, ఆరోగ్యమ్మ, మాధవి, రాధిక, శ్రీదేవి, నీలిమ, మల్లిక, జానకి, శైలజ, శ్రీదేవి, బీవీ రావు, వెంకటేశ్వర్లు, దశరథరామారావు, వెంకటేశ్వరు పాల్గొన్నారు.

మహిళలకు ఘన సన్మానం

తుంగతుర్తి : మండల పరిధిలోని సంగెం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఏశమల్ల సుశీల గ్రామంలోని ఆదర్శ మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఏలేజర్, హెచ్ఎం నర్సిరెడ్డి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ లక్ష్మి, ఉపసర్పంచ్ అనిత పాల్గొన్నారు.

విద్యార్థులకు సీపీఆర్‌పై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రామ్మూర్తి

సూర్యాపేటటౌన్ : విద్యార్థులు సీపీఆర్ విధానంపై అవగాహన కలిగి ఉండాలని గాయత్రి నర్సింగ్ అధినేత, ప్రముఖ వైద్యుడు డాక్టర్ వూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. గాయత్రి నర్సింగ్ హోమ్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని శ్రీసాయి త్రివేణి డిగ్రీ కళాశాలలో సీపీఆర్ విధానంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మనిషి అకస్మాత్తుగా గుండెపోటుకు గురైనప్పుడు ఆరు నిమిషాల లోపల ఆక్సిజన్‌ను మెదడుకు చేరవేయడం కోసం సీపీఆర్‌ను 30సార్లు చేయాలన్నారు. కోవిడ్ వచ్చిన తర్వాత ప్రజల్లో ఆరోగ్య సమస్యలు ఎక్కువయ్యాయని, క్రమం తప్పకుండా వ్యాయామం చేసి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. అనంతరం మనిషి నమూనా బొమ్మతో సీపీఆర్ చేసి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ జనార్దన్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఉపేందర్, డాక్టర్ రమేష్‌నాయక్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు వీరబోయిన లింగయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం

సూర్యాపేట రూరల్ : మండల ప్రత్యేక అధికారి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శిరీష ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రతి గ్రామపంచాయతీలో కనీసం 150 మంది ఉపాధి కూలీలు ప్రతిరోజు పని చేయాలని అన్నారు. వేసవికాలం దృష్ట్యా ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పనిచేయాలని సూచించారు. అన్ని గ్రామ పంచాయతీల్లో తెలంగాణ క్రీడా ప్రాంగణాలను త్వరగా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 28 క్రీడా ప్రాంగణాలకు గాను కేవలం రెండు మాత్రమే పూర్తయ్యాయని, 17 క్రీడా ప్రాంగణాలకు స్థలాలు కూడా కేటాయించడం జరిగిందని.. అవి త్వరగా పూర్తి చేయాలని తెలియజేశారు. మన ఊరు మనబడి కింద 23 పాఠశాలల్లో మౌలిక వసతులు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. మిషన్ భగీరథ పెండింగ్ పనులను పూర్తి చేసి వేసవిలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ జీడి భిక్షం, తహసీల్దార్ వెంకన్న, మిషన్ భగీరథ డీఈ పాండు, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంఈఓ శైలజ, సీడీపీఓ కిరణ్మయి, మిషన్ భగీరథ ఏఈ భరత్, ఏపీఓ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పీవైఎల్ మహాసభ కరపత్రం ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న పీవైఎల్ నాయకులు

నాగారం : మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో ఈ నెల 11న జరిగే ప్రగతిశీల యువజన సంఘం(పీవైఎల్) మండల మహాసభను జయప్రదం చేయాలని పీవైఎల్ మండల నాయకుడు వేముల గణేష్ కోరారు. గురువారం డి.కొత్తపల్లిలో పీవైఎల్ మండల మహాసభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ మహాసభకు పీవైఎల్ రాష్ట్ర నాయకులు హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు అనంతోజు రవి, రచ్చ సతీష్, పడిశాల సోమేష్, కడారి సైదులు, తంగెళ్లపల్లి సతీష్, మర్రిపెల్లి మల్లయ్య, నర్సింగ శేఖర్, కొమరయ్య పాల్గొన్నారు.

ముగిసిన చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు



పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

సూర్యాపేట రూరల్ : మండల పరిధిలోని పిల్లలమర్రి శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు ముగిశాయి. గురువారం రాత్రి శ్రీ పుష్ప యాగం, ద్వాదశ ఆరాధన, ధ్వజారోహణం, ఏకాంత సేవ, యాగబలి, పండిత సన్మానం నిర్వహించారు. శ్రీ పుష్ప యాగం సందర్భంగా రంగు రంగుల పూలతో స్వామి వార్లకు అభిషేకం చేసి అందంగా అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సమన్వయ కమిటీ సభ్యులు రాపర్తి మహేష్ కుమార్, కొరివి సతీష్, సట్టు పుష్ప, బంగారి చిన్నమల్లయ్య, లొడంగి నాగరాజు, అర్చకులు వరదాచార్యులు, రఘువరన్ ఆచార్యులు, రాఘవాచార్యులు, రామానుజచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై దృష్టి సారించాలి



వర్ధమానుకోట గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న డీఎల్‌పీఓ సాంబిరెడ్డి

నాగారం : గ్రామాల్లో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తయ్యేలా కార్యదర్శులు దృష్టి సారించాలని డివిజనల్ పంచాయతీ అధికారి (డీఎల్‌పీఓ) సాంబిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పంచాయతీల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. వననర్సరీ పనులు వేగవంతం చేయాలని, గ్రామాల్లో పెండింగ్‌లో పనులు వెంటనే పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఉదయం వేళల్లో గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలన్నారు. మొదటగా వర్ధమానుకోట గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, రికార్డులను పరిశీలించారు. అలాగే మన ఊరు – మడి బడి పనులను పరిశీలించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ ధార శ్రీనివాస్, ఏఓ గణేష్, పీహెచ్‌సీ డాక్టర్ నగేష్, ఏపీఓ రవి, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ముందస్తు చర్యలతో నీటి సమస్య పరిష్కారం

పెన్‌పహాడ్ : గ్రామాల్లో ముందస్తు చర్యలతో నీటి సమస్యను అధిగమించవచ్చని ఎంపీపీ నెమ్మాది భిక్షం, మండల ప్రత్యేక అధికారి రాంపతి కోరారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతి గ్రామానికి మిషన్ భగీరథ పథకం ద్వారా నీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ శ్రీనివాస్, మండల ప్రత్యేక అధికారి రాంపతి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ రవీందర్‌రెడ్డి, ఏపీఓ రవి, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలి

నూతనకల్ : గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి సుధాకర్‌రెడ్డి కోరారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎండీ. జమీరుద్దీన్, ఎంపీడీఓ ఇందిర, ఏపీఓ మామిడి శ్రీరాములు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



తిరుమలగిరి : అనంతారంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న చాగంటి అనసూయ



మద్దిరాల : చిన్ననెమిలలో కంటి పరీక్షలు చేసుకుంటున్న సర్పంచ్ సూరారపు గౌతమి



తుంగతుర్తి : బండరామారంలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ డైరెక్టర్

సూర్యాపేట రూరల్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ బీరవోలు రవీందర్ రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం అన్నారు. గురువారం మండల పరిధిలోని పులగంవారి గూడెంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాస్ నాయుడు, సర్పంచ్ పులగం స్వాతి రాఘవరెడ్డి, వైద్యాధికారి డాక్టర్ స్రవంతి, క్యాంపు మెడికల్ అధికారి డాక్టర్ విజయ, సూపర్‌వైజర్లు ఫయాజ్, రాజకుమార్ ఉప సర్పంచ్ తొట్ల నాగరాజు, కార్యదర్శి ఉమా, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

తిరుమలగిరి : పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని 8వ వార్డు కౌన్సిలర్ చాగంటి అనసూయరాములు కోరారు. శుక్రవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని అనంతారంలో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని మల్లెల వందన, సీహెచ్ఓ బిచ్చునాయక్, ప్రవళిక, సంధ్యారాణి, శేఖర్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్, జెడ్పీటీసీ కన్న సురాంభ వీరన్నగౌడ్ అన్నారు. గురువారం చిన్ననెమిలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్షలు చేసుకున్నారు. అనంతరం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుంచు వెంకటయ్య, అంజపెల్లి ముత్తయ్య, రామచంద్రు, ముత్తయ్య, సైదులు, దిలీప్‌లు కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరుతుండటంతో వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి అశ్రీత, వైస్ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, లీగల్ సెల్ నాయకులు జిలకర్ర చంద్రమౌళి, సర్పంచ్ సూరారపు గౌతమి రాజు, ఎంపీటీసీ సుంచు అవిలయ్య, కోఆప్షన్ మెంబర్ సాహెభూషణ్, మండల అధికార ప్రతినిధి రావుల వెంకన్న పాల్గొన్నారు.

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. గురువారం బండరామారం గ్రామంలో రెండో విడత కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగునాయక్, ఎంపీటీసీ మడ్డి నాగలక్ష్మి, ఉప సర్పంచ్ పులుసు ఇందిర, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య పాల్గొన్నారు.

శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభం



మందిరంలో పసుపు కొడుతున్న మహిళలు

భానుపురి : పట్టణంలోని శ్రీవేదాంత భజన మందిరంలో గురువారం శ్రీరామనవమి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ నెల 22 నుంచి 31వ తేదీ వరకు జరిగే ఉత్సవాలకు దేవాలయంలో పసుపు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఉప్పల లలితాదేవి, దేవాలయ కమిటీ చైర్మన్ రాచర్ల వెంకటేశ్వరరావు, మందిర ప్రధాన కార్యదర్శి నగరికంటి రాజశేఖర్, కోశాధికారి అశోక్, సుమన్, రవీందర్, మందిర ప్రధాన అర్చకుడు దారూరి శ్రీధరాచార్యులు, రాఘవాచార్యులు, మహిళలు రాచర్ల ప్రేమలత, హేమలత, శోభ, రమాదేవి, స్వాతి, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు

ఆత్మకూరు (ఎస్) : జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారి ఆదేశానుసారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై శుక్రవారం అవగాహన కార్యక్రమం ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి ధారసింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు తప్పకుండా హాజరయ్యేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.

ఇష్టపడి చదివితే మంచి ఫలితాలు



మాట్లాడుతున్న సంతోష్ కుమార్

ఆత్మకూరు (ఎస్) : విద్యార్థులు ఇష్టపడి చదివితే పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మండల స్పెషల్ ఆఫీసర్ సంతోష్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఎస్ఎస్‌సీ విద్యార్థులకు పరీక్షల సన్నద్ధతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రతి విద్యార్థి 10 జీపీఏ సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హేమమాలిని, ఎంపీడీఓ మల్సూర్ నాయక్, మెడికల్ ఆఫీసర్ రాజ్ కుమార్, ఎంఈఓ ధారాసింగ్, ఎస్ఐ యాదవేందర్ రెడ్డి, మండల ఎస్ఎంసీ ఫోరం ప్రెసిడెంట్ వరికుప్పల వెంకన్న, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు భాగ్యలక్ష్మి, వనమాల వెంకటేశ్వర్లు, వెంకటరమణ, ఝాన్సీ, ఉపాధ్యాయులు రవికుమార్, గురు చరణ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

రూ.లక్ష ఆర్థికసాయం

ఆత్మకూరు (ఎస్) : పెయింటింగ్ పని చేస్తూ ప్రమాదవశాత్తు భవనం పైనుంచి పడి మృతి చెందిన అనిల్ కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ఆలిండియా పెయింటర్స్ అసోసియేషన్ నాయకులు రఫీ ఖ్యా అన్సారి అన్నారు. గురువారం ముక్కుడు దేవులపల్లి గ్రామంలో అనిల్ చిత్రపటానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు సంఘం తరపున రూ.1లక్ష ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బ్రహ్మచారి, ఓవర్ ఖాన్, ప్రవీణ్, అర్జున్, అరుణ్ కుమార్, షాబాద్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

అంతిమ వీడ్కోలు

పెన్‌పహాడ్ : తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిర్వహించిన పలు ఉద్యమాల్లో పాల్గొన్న ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మండల సీనియర్ నాయకుడు ఖమ్మంపాటి లింగయ్య మృతి చెందగా గురువారం సింగారెడ్డిపాలెం గ్రామంలో నిర్వహించిన అంత్యక్రియల్లో బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉద్యమకారుడికి అంతిమ వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దొంగరి యుగేందర్, మామిడి అంజయ్య, మిర్యాల వెంకటేశ్వర్లుగౌడ్, పీఏసీఎస్ చైర్మన్‌లు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాంరెడ్డి, సర్పంచ్‌లు షరీపుద్దీన్, పేర్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దేవతామూర్తులకు జలాభిషేకం

నూతనకల్ : మండల పరిధిలోని మిర్యాల గ్రామంలో నిర్వహిస్తున్న ముత్యాలమ్మ, పోతురాజులు, బొడ్రాయి అమ్మవారి యంత్ర విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. దేవతామూర్తుల విగ్రహాలకు భక్తులు జలాభిషేకం చేపట్టి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనకటి సునీత, పీఏసీఎస్ చైర్మన్ కనకటి వెంకన్న, వైస్ ఎంపీపీ జక్కి పరమేష్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయంలో అన్నదానం

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగా షిరిడీ సాయి బాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా దాతలు నీలం కనకయ్య-వీరమ్మ, తండు శివగౌడ్-రేణుక దంపతులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు ఖండవిల్లి సాయిరాం, నోముల లవకుమార్, దాసరి శ్రీను, భక్తులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న దాతలు